# దేవునితో నా దైనిక నడక

# 10

## “పరిపూర్ణుడుగా ఉండు” (2)

దేవుడు మనలను పరలోకం తోడుకొని వెళ్ల ప్రయత్నించడం లేదు; పరలోకాన్ని ఆయన మనలోనికి చూడ ప్రయత్నిస్తున్నాడు. దేవుడు మనలను నరకంనుండి దూరం చేయడానికి ప్రయత్నించడం లేదు; మనలోనుండి నరకాన్ని ఆయన దూరం చేయ ప్రయత్నిస్తున్నాడు. “నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు” (రోమా 3:10); “అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు” (రోమా 3:23). నేను పరిపూర్ణుడుగా ఉండలేను. అయినా పరిపూర్ణుడుగా ఉండమని దేవుడు కోరుతున్నాడు! శరీరానుసారంగా ఎవరును పరిపూర్ణులు కాలేరు (గలతీ. 3:3). కొండమీద ప్రసంగంలో, మనం జీవాన్ని సాధించలేము, మనం జీవాన్ని పొందగలమని యేసు తెలిపాడు. దేవునికి మహిమ కలుగును గాక! జీవాన్ని సంపాదించుకొన ప్రయత్నించిన పౌలు కలవరం చెందాడు (రోమా 7). జీవాన్ని పొందడంలో అతడు ఆనందించాడు (రోమా 8). దేవునితో నడిచే మనిషిని నీవు ఓడించలేవు!

### ధన్యతలు

పరిపూర్ణులై ఉండుడని ప్రభువైన యేసు చెప్పక ముందు (మత్తయి 5:48), “గనుక ...” అని అన్నాడు. ఆయన ముందుగా ఏమి బోధించాడో దానిని బట్టి – ధన్యతలు, “దీవించ బడడానికి” గైడ్ లైన్స్‌ను బట్టి మనం పరిపూర్ణులంగా ఉండవలసి ఉంటుంది. ప్రభువు ఉపయోగించిన పదాన్ని “సంతోషమని” తర్జుమా చేసి కొన్ని తర్జుమాలు చౌక చేశాయి. కొందరు ప్రజలు ఉల్లాసము, వినోదము, “తమాషా మరియు ఆటల” కొరకు పడిచస్తారు. ప్రభువు ఉపయోగించిన మాటకు “దైవికమైన ధన్యత” అని అర్థం. ప్రభువైన యేసు “మార్గమును, సత్యమును, జీవమునై’ ’యున్నాడు (యోహాను 14:6). ధన్యతలలో ప్రభువు తనను పరిచయం చేసుకొన్నాడు. యేసే ధన్యతలు, ధన్యతలే యేసు. ఈ గుణగణాలు దేవుని స్వభావమునందు వేరుపారి ఉన్నాయి, మరియు అవి క్రమంగా ఉన్నాయి: ఆత్మ విషయమై దీనులైనవారు, దుఃఖపడువారు, సాత్వికులు, దేవుని కొరకు ఆకలి దప్పులు గలవారు, కనికరముగలవారు, హృదయశుద్ధి గలవారు. పరిపూర్ణులై ఉండడానికి ఈ లక్షణాలు ఆధారాలైయుంటాయి.

“ఆత్మ విషయమై దీనులై”యుండడానికి తన్ను తాను ఉపేక్షించుకోవాలి, అహం చావాలి. మనం పరిపూర్ణులం కాకముందు, స్వయంను పరిత్యజించుకోవాలి. వీటిని దేవుడు చేయలేడు. నిండుగా ఉన్న దానిని ఆయన నింపలేడు. ఖాళీదాన్ని మాత్రమే దేవుడు నింపగలడు. “తన ప్రాణము దక్కించుకొనువాడు దాని పోగొట్టుకొనును” అని ప్రభువు తెలిపాడు (మత్తయి 10:39). మనకున్న ఒకే సొత్తును తనకిమ్మని దేవుడు కోరుతున్నాడు – ఆ సొత్తు మనమే. మనం చేసే

కడపటి సమర్పణ – అహం. మనం అనేకమైన వాటిని వదలుకోవచ్చు (ఒకడు యిలా చేసేదానిని లెంట్ అంటారు). అయితే మనలను మనం సమర్పించుకోము. విఫలులైన మిషినెరీలు దుఃఖంతో ఎందుకు తిరిగి వస్తారు? వారు తమ వస్తువులను వదలుకొంటారు కాని తమ్మును వదలుకోరు. మనం కేంద్రంలోనే స్వతంత్రులమై ఉండకుండ మనం స్వతంత్రులమైయుండే వీలులేదు. నలిగిన మనిషిని యింకా నలుగగొట్టలేవు; చచ్చిన మనిషిని నీవు చంపలేవు. పౌలు అనుదినం చనిపోయాడు (1 కొరింథీ. 15:31). చచ్చినవానికి కావలసినదేముంది? ఏమీలేదు! వినువింతగా, నమ్మకమైన క్రైస్తవుడు ఏమియు లేనివాడై సమస్తమును కలిగినవాడై యుంటాడు! (2 కొరింథీ. 6:10)

## క్రీస్తు మన విశ్వాసమైయున్నాడు

మనం పరిపూర్ణత లేనివారం: మన విశ్వాసం పరిపూర్ణుడైన క్రీస్తునందు ఉంది. మన విశ్వాసం పరిపూర్ణమయ్యింది కాదు; మన విశ్వాసం యొక్క ఆబ్జెక్ట్ పరిపూర్ణుడు. పౌలు తన నీతిని కోరుకోలేదు, విశ్వాసపు నీతిని (క్రీస్తు యొక్క నీతిని; ఫిలిప్పీ. 3:7–10) అతడు కోరుకున్నాడు. దేవుడు మన పాపమును క్రీస్తు ప్రభువుపై మోపి; ఆయన నీతిని మనకు ప్రసాదించాడు. ఇది సువార్త. అద్భుతమైన కృప! క్రీస్తుపై మోపబడిన పాపం మీద దేవుడు తన ఉగ్రతను కుమ్మరించాడు (2 కొరింథీ. 5:17–21). సిలువపై క్రీస్తు తనది కాని పాపాన్ని భరించాడు.

> యేసు తన ప్రాణాన్ని మనకొరకు అర్పించాడు –
> ఆయన తన జీవాన్ని మనకు ప్రసాదించునట్లుగా –
> ఆయన తన జీవితాన్ని మన ద్వారా జీవించునట్లుగా!

కల్వరిలో క్రీస్తునందు దేవుడు మనకు చేసిన దానికి విశ్వాసమే మన ప్రత్యుత్తరం. నరుడు పాపమువలన చచ్చినవాడై తన్ను తాను రక్షించుకునే స్థితిలో లేకున్నాడు. నరుడు ఏమి చేయజాలకపోయాడో దేవుడు నరునిలో అది చేశాడు. విశ్వాసము మనలను తన వారినిగా చేస్తుంది! "ఆయన నావాడు, నేను ఆయన వాడిని." క్రీస్తుది ఏదైనా, క్రీస్తువలన ఏదైనా, క్రీస్తు కొరకు ఏదైనా, క్రీస్తు నామంలో ఏదైనా పరిపూర్ణమైనదే! ఇది మనలను బట్టి కలిగింది కాదు, అది ఆయనను బట్టి కలిగింది. ప్రభువైన యేసు ఒకని జీవితాన్ని తీసికొని, దాన్ని తన రక్తంలో కడిగి, అప్పుడు దేవునికి సమర్పించినప్పుడు, అది పరిపూర్ణమైనది (హెబ్రీ. 10:14). విశ్వాస జీవితం మనకు నిత్య జీవమివ్వదు – అది నిత్య జీవమైయుంది. మనలో ప్రతి ఒక్కడు మొదటిగా "తన" సంగతులను చూచుకోవాలి. నన్ను పరిపూర్ణునిగా చేయకుండ అడ్డుకునే ప్రతిదానిని ద్వేషించాలి, దాని విషయమై మారుమనస్సు పొందాలి, ఒప్పుకోవాలి, విడిచిపెట్టాలి. "నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" (యోహాను 15:5బి); "నాయందు నిలిచియుండుడి, నేనును మీయందు నిలిచియుందును" (యోహాను 15:4ఎ; 5 వ. చూడు). క్రీస్తు నాయందు ఏర్పడుతున్నాడా? విశ్వాసం మనకు సందేశాన్ని యివ్వడం మాత్రమే గాక మనకు రూపాంతరాన్ని కూడ కలిగిస్తుంది.

"పరిపూర్ణుడవై ఉండు."[1]

# ఆరాధన

## (మత్తయి 15:1-14)

"అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు; దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు **ఆత్మ**తోను సత్యముతోను ఆరాధింపవలెననెను" (యోహాను 4:23, 24).

ఆరాధన! నరుడు ఆరాధించాలి. వారు ఎరిగినా ఎరుగకపోయినా, అందరు ఆరాధిస్తారు. ఆరాధించని సమాజం ఎక్కడాలేదు. దేవుడు నరుని ఆరాధించేవానిగా చేశాడు. దేవుడు నరుని కాలంలోనికి గాని నిత్యత్వం కొరకు నిర్మించాడు. విగ్రహారాధన దేవుడు కానిదాన్ని ఆరాధించడం. విగ్రహారాధన నిజమైన దేవుని తప్పు విధానంలో ఆరాధించడమై కూడా ఉండవచ్చు. ప్రతి ఒక్కడు ఏదో ఒకదానిని ఆరాధిస్తునే ఉంటాడు: క్రీడలు, విజయం, గర్వం, కుటుంబం, విలాసం, వ్యాపారం, ప్రియ కార్యాలు, సెక్స్, డబ్బు, విద్య లేక మరి యిక ఏదైనా కావచ్చు. ఈ జీవితంలో నిజమైన సమస్య ఆరాధన కాదు, కాని మనుష్యుడు ఏమి ఆరాధిస్తాడు అనేది. జనులకు తినడం నేర్పించనక్కర లేదు – కేవలం ఏమి తినాలో నేర్పించు.

మన దైనిక నడక "ఆరాధన నడక": "పరిశుద్ధాలంకారములగు ఆభరణములను ధరించుకొని ఆయనయెదుట సాగిలపడుడి" (1 దినవృ. 16:29; కీర్తన. 29:2; 96:9). క్రైస్తవుడు నడినెత్తినుండి అరకాలువరకు "హల్లెలూయా" అయ్యుండాలి (1 కొరింథీ. 10:31). ఆరాధన దైనిక నడకలో ఏదో కోరుకునేది కాదు. "ఈ రోజు నేను అలా ఫీల్ కాలేదు!" అని మనం చెప్ప వీలుపడదు. మనం ఫీలైనా కాకపోయినా దేవుడు మన ఆరాధనకు పాత్రుడైయున్నాడు. నీవు సరియైన మనోభావంతో చేయవలసిన కార్యం ఆరాధన. మనం దేవుని ఆరాధిస్తామే గాని, ఆరాధనను ఆరాధించం. మనం దేవుని ఆరాధిస్తాం; కాని స్తుతిని ఆరాధించం. దుష్కార్యాలు జరిగినా, దేవుడు యింకను సింహాసనాసీనుడయ్యే ఉన్నాడు. ఆరాధన అంటే దేవుడు దేనికి పాత్రుడో ఆయనకు దానిని సమర్పించడమైయుంది. ఆరాధనలో దేవుడు మనకు ఎంత ప్రాముఖ్యమో అనేదాన్ని మనం ప్రకటించుతాం! దేవుని దేవునిగానే ఉండనిద్దాం!

సంఘంలోని ప్రాథమిక అంశం ఆరాధన. సంఘమంటే ఆరాధించే సమాజం. సంఘం మరేది చేసినా, అది ఆరాధిస్తుంది. సంఘంతో మూడు గొప్ప పదాలు జతచేయబడ్డాయి: (1) వాక్యము (2) ఆరాధన (3) పని. వాక్యము మనకు ఆరాధనను బోధిస్తుంది. ఆరాధన పనిని పుట్టిస్తుంది. వ్యక్తిగతమైన బంధకాలనుండి దేవుడు

కేంద్రమైయున్న ఆరాధన మనలను విడిపిస్తుంది. "నీ పాదములనుండి చెప్పులు విడువుము, నీవు నిలిచియున్న స్థలము పరిశుద్ధ ప్రదేశము" అని దేవుడు మోషేకు తెలియజేశాడు (నిర్గమ. 3:5). దేవుని ఎరుగు, దేవుని నమ్ము, దేవుని ఆశ్రయించు, దేవుని ప్రేమించు, దేవునికి లోబడు! సంఘానికి అత్యధికంగా కావలసింది దేవుడే – కాని అవివేకమైన, క్రొత్త ఐడియాలతో జరిగించే ఏవో కార్యక్రమాలు కావు. ఆరాధన "పరిశుద్ధ ప్రదేశమే" గాని, "ఆట స్థలం కాదు."

## ఆరాధన యొక్క కేంద్రం

దేవుడు – దేవుడు – దేవుడు! ఆరాధన యొక్క కేంద్రం దేవుడు (మనం కాదు). "దేవుడే దేవుడు, నేను కాదు." అపొస్తలుడైన యోహాను దూతను ఆరాధించబోయినప్పుడు, దూత అతని ఆటంకపరచి, "దేవునికే నమస్కారము చేయుము" అని తెలిపాడు (ప్రకటన 22:9బి). ఆదివారం సంఘం సమావేశమైనప్పుడు, "దేవుని ఆరాధించడానికి మనం యిక్కడ కూడామని" నడిపించే వ్యక్తి అనాలి. ఆరాధన దేవుని ప్రసన్నతకు మన ప్రతిచర్యయై ఉంటుంది. దేవుడు శ్రోతయైయున్నాడు. శ్రోతలు దేవుడు కానేరరు. ప్రాథమిక ముందు అవసరత దేవుని సముఖానికి రావడం. అందువలన, ఆరాధన దేవుని సంధించుట ఔతుంది. యెషయా 6లో యెషయా మామూలుగా ఆరాధించడానికి వెళ్లాడు – అయితే ఈసారి అది వ్యత్యాసంగా ఉంది. ఎందుకంటే అతనికి దేవదర్శనం కలిగింది! దేవుని చూడడంతో అతడు ఆరాధించాడు. నీవు చూచినప్పుడు నీవు ఆరాధిస్తావు. దేవుని చూడగోరి నీవు ఆరాధించవు. దేవుని ఫీలవ్వడం (తాకడం) కాదు, దేవుని ఎరగాలి. మనం దేవుని ఎరుగగలం, కాని దేవుని మనం స్పర్శచేత తెలిసికోలేం. ఆరాధన అంటే దేవుని చూడడమే కాని, దేవుని వ్యక్తిగతంగా అనుభవించడం కాదు. ఆరాధన దేవునితో మాట్లాడడంతో కాదు, ఆయన మాటలు ఆలకించడంతో ఆరంభమౌతుంది. దేవుని చూడడమంటే మితిలేని కృతజ్ఞతతో నిశ్శబ్దంగా స్తంభించిపోవడమౌతుంది. భూమిమీద సంభవించగల బహుగా, వేగముగా గమనించవలసిన, మిక్కిలి ముఖ్యమైన మహిమాయుక్తమైన కార్యమే ఆరాధన. మనం దేవునితో సరిపడినప్పుడు, మనం ఆరాధన రైటుగా చేస్తాం. అదంతా దేవునితోనే ఆరంభమౌతుంది.

గనుక, స్వయంను వదలుకుంటేనే ఆరాధన వస్తుంది. అణకువ కొరకు మనం ప్రార్థిస్తాం; వాస్తవానికి అణకువయే మనలను ప్రార్థించేలా చేస్తుంది. అహమునకు ఆరాధన మరణ సూచిక ఘంటానాదమైయుంది. నీ వినయాన్నిబట్టి నీవు గర్వించలేవు. నిన్ను నీవు సంతోషపెట్టుకో చూచినప్పుడు నీవు దేవుని ఆరాధించలేవు "దానిలో నాకేముంది?" అనేది ఆరాధన కాదు. "నేను యిష్టపడతాను," "నేను యిష్టపడను" అనేదానికి ఆరాధనను కుదించలేం. "దానిలో నేనేమీ పొందడం లేదు" అని స్వార్థపరులు అంటారు. దీవింపబడ కుండ ఎవడును ఎన్నడును దేవుని చూడలేదు! ఆరాధనలో నీవు యిస్తావేగాని, పుచ్చుకోవు! దైవశాస్త్రపు చిలకరింపుతో జరిగే చర్యలు ఆరాధన కాదు. కుర్చీలు సర్దడం, దీపాలు తగ్గించడంతో కూడింది ఆరాధన కాదు. ఆధునిక సంగీతంతో ఆరాధనను నింపవద్దు!

దేవుని మహిమపరచడానికి కాక ఆరాధనను మరి ఏ యితర ఉద్దేశం కొరకు ఉపయోగించినా, దాన్ని దుర్వినియోగం చేసినట్టే ఔతుంది. నేటి మన అతి ప్రాముఖ్యమైన అవసరత అటు పాతదానిపై ఆనుకొనడం కాదు సరిగదా. నూతనమైనదాన్ని పరీక్షించి చూడడం కూడా కాదు. మన అవసరత ఏమంటే – మన ఆరాధనలోను, జీవితాలలోను దేవునికి ప్రధాన స్థానం యివ్వడమే. పవిత్రమైన వస్తువుల యొక్క ప్రాధాన్యతను తగ్గించే ఎవడును ఆత్మ సంబంధముగా ఎదుగడు.

## ఆరాధనా విధానం

ఆరాధన నేడు సంకటంలో పడింది. మూడు గొప్ప సత్యాలను అర్థం చేసికొని వాటి నాచరించేవరకు అది ఆ స్థితిలోనే పడియుంటుంది. ఈ వాస్తవాలేవి? ఆరాధనలో (1) పరిశుద్ధమైన సమయం, (2) పరిశుద్ధమైన స్థలం, మరియు (3) పరిశుద్ధమైన మార్గం. ఇవి కాదనడానికిగాని అపవిత్రపరచడానికిగాని వీలులేదు. "ప్రభువు దినాన్ని" గూర్చి ప్రకటన గ్రంథం స్థిరంగా మాట్లాడుతోంది. ఆదివారం ప్రత్యేకింపబడింది. సంఘం ప్రభువు దినాన కూడుకొంటుంది. ప్రభురాత్రి భోజనం సమాజానికి చెందుతుంది. అది యిక్కడ అక్కడ వ్యక్తులచే వంటరితనంలో చేయబడేది కాదు. క్రొత్త నిబంధనలో "ప్రభువు దినము" మరియు "ప్రభురాత్రి భోజనము" సంబంధం కలిగియున్నాయి. వాటిని విడదీయ కూడదు! సమాజంగా కూడే ఈ సమయంలో (నీవు ఆరాధించ వెళ్లతావ్) ప్రత్యేకించబడిన సంగతులు జరగాలి లేక చేయబడాలి. అవును, మనమందరం యాజకులమే. ఆరాధన ఆరంభమౌతుంది, ఆ తరువాత ఆగిపోతుంది. మనం ఆరాధనలో మునిగియున్నప్పుడు, కొన్ని సంగతులు సంభవిస్తాయి.

మనము ఆత్మతోను, సత్యముతోను ఆరాధిస్తాం (యోహాను 4:23, 24). ఇందులో అటు స్వభావము యిటు కార్యము రెండును పెనవేయబడి ఉంటాయి. ఒకటి ఉండి మరొకటి లేకుంటే ఆరాధన అయోగ్యమైయుంటుంది. వాటిలో ఒకటి మాత్రమే ఉంటే అది లీగలిజమైన (చట్టపరమైన)దైనా అయ్యుంటుంది లేదా తెలివితక్కువ తనమైనా అయ్యుంటుంది. ఆరాధనలో ఆంతర్యము బాహ్యము రెండు చేర్చబడి ఉంటాయి. నిర్వచన రూపంగా, మన హృదయాలను ప్రదర్శించే కార్యమే ఆరాధన. ఆరాధన అనేది మనం చేసేది. ఆదివారమున సహోదరులు ఏదో ఒకటి జరిగించడానికే కూడుకుంటారు. వారు కేవలం కూర్చుండడానికి రారు. "సంఘ కూడికలో" నిద్రపోవడం ఆరాధించడం కాదు. దేవుడు ఆరాధనను ఆజ్ఞాపించాడు. ఆరాధనలో జరుగవలసిన కొన్ని "సంగతులను" దేవుడు ప్రత్యేకించి సూచించాడు. ఆరాధనలో దాని క్రమము అతి అవసరం.

ఆరాధన యొక్క క్రమంలోనే చరిత్రలోని తొలి హత్య వచ్చింది (ఆది. 4:3-8లో కయీను హేబెలు యొక్క సమాచారాన్ని చదువు). ఆరాధన యొక్క క్రమాన్ని తప్పించారు గనుకనే నాదాబు అబీహులు సజీవంగా దహించబడ్డారు (లేవీ. 10:1, 2). మందసాన్ని ముట్టడంతోడనే ఉజ్జా చంపబడ్డాడు ఎందుకంటే అప్పుడు జరిగినదంతా దేవుడు ఉపదేశించిన దానిని అతిక్రమించడమే జరిగింది (2 సమూ. 6:3, 6, 7). నిజ దేవుని

ఆరాధించడం చాలదు. సత్య దేవునికి సత్యమైన ఆరాధనయే జరుగవలసియుంది! లేకుంటే "వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు" అని దేవుడంటాడు (మత్తయి 15:9ఎ). నియమం మీద కర్తవ్యాన్ని పెట్టకు! నియమం లేకుండ నీవు కర్తవ్యాన్ని జరిగించలేవు. సరియైన క్రమము సరియైన కర్తవ్యానికి అనుమతిస్తుంది. అంతయు అనుమతించ బడుతుందా? ఆరాధన సర్కసా? విగ్రహారాధకులు తమ ఆరాధనలో వేశ్యలను ఉంచుకుంటారు. నవ్వత లేఖనాల్లో ఎన్నడు సద్గుణంగా ఎంచబడలేదు. ప్రాథమిక ఉద్దేశాలమీద రెండవ రకపు ఫలితాన్ని ఉంచినప్పుడు ఆరాధన పాడుచేయబడింది.

ఆరాధనా "కార్యములు" అనేది హేళన చేయబడింది. అయితే ఆరాధనలో జరిగేవాటిని నీవు ఏమని పిలుస్తావ్? "మార్గాలు," "వ్యక్తపరచడాలు," "విధానాలు," "మీడియంస్" అనియా? "కార్యాలు" లేకుండ నీవు ఆరాధించలేవు (వాటిని నీవు ఏమనియైనా పిలువు). క్రొత్త నిబంధనలో క్రైస్తవులు పాటలు పాడారు, వాక్యాన్ని చదివారు, ప్రార్థించారు, సహవాసం చేశారు, కానుకలిచ్చారు, ప్రభురాత్రి భోజనం చేశారు. ఇవి ఆరాధనా "కార్యాలై"యున్నాయి. లేఖనాలు లేకుండ మనము లేఖనాలమైనట్టు చెప్పుకొనేది ఎలా? ఆరాధనను మనం నొక్కి చెప్పవలసినదానికి బదులు "సంఘ హాజరు" అనే పదాన్ని తప్పుగా నొక్కి చెప్పాం.

ఆరాధన హాజరుపరచడమో, పాట కచ్చేరియో లేక ప్రదర్శనమో కాదు. ఆరాధన వినోద కార్యం కాదు "మన ఆరాధన దేవుని ఆరాధింపజేస్తుందా?" అనే ప్రశ్నయే కొల సాధనమైయుంది. దానికి మారుగా, అది మనలను ఆనందింపజేస్తుందా? ఇశ్రాయేలీయులు అర్పించే బలులను దేవుడు అసహ్యించుకొన్నట్టు యెషయా 1లో చెప్పబడింది. యెషయా 2లో ఇశ్రాయేలు దేవుని విడిచి విగ్రహాల తట్టుకు మరలింది. ఇంకను వారు మతస్థులే, అయినా వారు అపరాధులుగా ఎంచబడ్డారు. ఆరాధన పాలుపొంపులను అధికార పూర్వకంగా కోరుతుంది. గమనించడం చూచేవారి క్రిందికి తెస్తుంది. సంఘంలో స్వప్రయోజనాలను వెదకేవారు తీసికొనేవారేగాని యిచ్చేవారు కారు. టి.వీ. లు మతంతో మన యిండ్లను ముంచివేస్తాయి. సువార్త ప్రకటించేవారు అలాటి "ప్రదర్శన కాలంతో" పోటీ చేయలేరు. రిమోట్ కంట్రోలును మన చేతుల్లో ఉంచుకొని మనకు అనుకూలమైనది వచ్చేవరకు చానల్స్‌ను మార్చుకొంటూ ఉంటాం. మనకు విసుగు పుట్టినప్పుడు యింకోదానికి మార్చుకుంటాం. టి.వీ. సంఘానికి ఏ పారంపర్యంగాని, ఆత్మ సంబంధమైన అవధిగాని లేదు. దాన్ని రెగ్యులర్‌గా (క్రమంగా) చూచేవారు నిజమైన సంఘం అలాగే ఉంటుందని తలంచుతారు. టి.వీలో సామర్థ్యము, వేగము, ఉల్లాసము ఉంది! అందులో దైవ శాస్త్రానికి గాని, భక్తికి గాని, ఆలోచనకు గాని, మార్పుకు గాని, లేక పవిత్రమైన ఆరాధనకు గాని స్థలముండదు. ఆరాధనా అనుభవాలను ఆరాధించకు! ఆరాధనా అనుభవాలను సృష్టించడానికి ప్రయత్నించకు. దేవుని వెదకు; భయము భక్తితో పరిశుద్ధ దేవునియెదుట సాగిలపడు!

ఆరాధనకు (1) పరిశుద్ధమైన సమయము, (2) పరిశుద్ధమైన స్థలము, (3) పరిశుద్ధమైన మార్గము ఉంది. దేవుని ఆరాధించు.

## ఆరాధనా శాస్త్ర విధి

ఆరాధించడంలో సరియైన మార్గం, తప్పుడు మార్గాలు కూడా ఉన్నాయి. సరియైన సమయం, స్థలం, విధానం అనేవి తగిన కర్తవ్యానికి అనుమతిస్తాయి. సంఘం జరిగించే ప్రతిదానికి కేంద్రంగా ఆరాధన ఉంటుంది. ఆరాధనలో సంఘము సంఘమైయుంటుంది. ఆరాధింపని సభ్యులు పనిలేనివారై ఉంటారు. దేవుని కొరకు ఆశ కలిగేలా దేవుడు చేస్తాడు. సాతాను కూడా మన ఆరాధనను కోరతాడు. వాడు "ఈ యుగ సంబంధమైన దేవత" (2 కొరింథీ. 4:4ఎ). తనను ఆరాధించునట్లు వాడు ప్రభువునే శోధించాడు (మత్తయి 4). సంఘం దేవుని ఆరాధించనంతవరకు అది ఏమి చేసినా అపవాదికి అభ్యంతరం లేదు. అందువలన మన ఆరాధనను చెరపడానికి అపవాది ఎంతగనో కృషిచేస్తాడు. లోకానికి ఉండే ఒకే నిరీక్షణ సంఘమే; సంఘానికి ఉండే ఒకే నిరీక్షణ ఆరాధన. అది సంఘము ఆరాధించే సంఘమైనందున ఆత్మలను రక్షించగలిగింది. ఆదివారపు ఆరాధనా సమయం వారంలో బహు స్వార్థపరమైన సమయమైయుండకూడదు. సమకాలిక ఆరాధనలో లోతైన నాస్తికత్వం పొంచియుంటుంది. స్వప్రయోజనమైన ఆరాధన ఆరాధనయే కాదు. ఆరాధనలో నాకు ఏమి జరుగుతుందనే కొలత వేసికొనడం (అనే అనుభవాలు) నన్ను "దేవునిగా" చేస్తాయేగాని నరునిగా చేయవు. ఆరాధనలో తనను సంతోష పెట్టుకొనడంతో సమానంగా ఎంచడం తప్పు. ఆరాధన దేవుని కేంద్రంగా నిలిపి గొప్పగా స్తుతి చేయడానికిని, పరిశుద్ధంగా జీవించడానికిని పిలుపునిస్తుంది. ఆరాధనలో దేవుడు ఏమి పొందబోతున్నాడో లేక జనులు ఏమి పొందబోతున్నారో అనేదాన్ని గాక దేవుని స్తుతించుట ఎంతో మంచిది గనుక కేవలం అలా చేయుమని వారికి చెప్పుము!

లేఖనాల్లో బాగా ఎరుకైనవి మరి ఎక్కువ శ్రద్ధగా చదువు. యోహాను 4:23ను మరల చదువు. కీలకమైన పదము – "ఆరాధకులు." మనం బాగా ప్లానువేసి, ప్రోగ్రాం సిద్ధపరచి, ఆరాధనను సృష్టించాలి. దేవుడు "ఆరాధకులను" తయారు చేస్తాడు. యథార్థంగా ఆరాధించేవారు ఆరాధిస్తారు. ఆరాధనకు తాళం ఆరాధకులలో ఉంది. సంఘ సభ్యులలోనుండి అధికంగా కోరినందున సంఘం తప్పిపోలేదు, అది బహు తక్కువ అడుగుతున్నందుననే తప్పిపోతుంది. ఆరాధన ఆకస్మిక సంభవం కాదు. "ఆరాధనపై" మనం పని చేస్తాం. దేవుడు "ఆరాధకులపై" పని చేస్తాడు. జనులు ఆరాధననుండి ఏమియు పొందరు ఎందుకంటె ఆరాధనలో వారు ఏ పెట్టుబడియు పెట్టరు.

ఇది సిద్ధపాటును కోరుతుంది. ఆదివారపు కూడిక వారం యొక్క ముఖ్యాంశమై యుంది. సభ్యులు దీన్ని ఆలోచించాలి, అనుదినం దాన్ని తలంచాలి, దాని గూర్చి ప్రార్థించాలి. సభ్యులు ఆరాధించడానికి సిద్ధపడి రావాలి. ఆరాధనకు సిద్ధపడడంలో నీ శనివారపు సాయంత్రాలను కాచుకో! పాపులను రక్షించు దేవుని ఏర్పాటులో వారిని ఆరాధకులుగా చేయాలనేది ఉంది. ఆరాధనలో మనం దేవుని సన్నిధానానికి చాలినవారం కాదని ఎరిగియు, మనం అక్కడ ఉన్నాం! మనం దానికి పాత్రులం కాము. అది దేవుని కృపవలన లభిస్తుంది. ఆరాధనను తీవ్రంగా తీసికో. "మన పనిని మనం ఆరాధిస్తాం, మన ఆటలో మనం పని చేస్తాం. మన ఆరాధనలో మనం ఆటలాడతాం" అని ఒక వ్యక్తి అన్నాడు. మనం కేవలం రక్షింపబడడానికే రక్షింపబడలేదు, సేవ చేయడానికి

రక్షింపబడ్డాం. ఆత్మ సంబంధమైన జనులు ఆత్మ సంబంధమైన ఆరాధన చేస్తారు. ఆరాధన సమయం, ప్రయాస మరియు త్యాగాన్ని కోరుతుంది. ఆరాధన అంటే పని. ఆరాధన పాలుపొందడం. మనం మనకంటె పెద్దదైన ఒకదానిమీద వదలి వేసికొనే మార్గాన్ని కనుగొనడం ఆరాధన. తన కొరకు తాను బ్రదికే సంఘము చచ్చిన సంఘమైయుంటుంది.

దేవుని సత్య వాక్యాన్ని నేర్చుకున్నదానికి ప్రతిఫలంగా ఆరాధన వస్తుంది! బైబిలు తెలియని స్థితికి గాఢమైన ఆరాధన ఫలితం కాదు. లోతైన ఆరాధన బైబిలు ప్రసంగాల నుండియే వస్తుంది. నేను దేవుని ఏమని నమ్ముతున్నానో అనేదానికి నేను జీవించే విధానమే రుజువైయుంది. మనం ఏమి చేస్తున్నామో అవి మన నమ్మకాలను తీర్మానిస్తాయి. నిజమైన ఆరాధన మనలను నిజమైన లోకానికి సిద్ధపరచుతోంది. శ్రేష్ఠమైన బహిరంగ ఆరాధన శ్రేష్ఠమైన వ్యక్తిగత జీవితాలను పెంచునదైయుంది. ఆరాధనా కూడికను ఒకడు ఎలా విలువ కడతాడు? శ్రేష్ఠమైన క్రైస్తవుడుగా దానినుండి వెలుపలికి వచ్చుటచేత! దేవునితోటి మన నడకలో ప్రేమ బాంధవ్యం కలిగియుండడం అతి ప్రాముఖ్యం. ఆరాధనలో అదృశ్యుడగువానిని చూడడానికిని, ఎరుగలేనివానిని ఎరగడానికిని, గ్రహింప శక్యమైన వానిని గ్రహించడానికిని, నిత్యుని అనుభవించడానికిని వెదుకుతాం.

మనం ఎవరిని ఆరాధిస్తున్నామో ఆయనవలె రూపొందుతాం. విగ్రహాలను ఆరాధించడం మనలను స్వార్థపరులుగాను అవినీతిపరులుగాను చేసికొనడానికే. ఆరాధించే శీలాన్ని బట్టి జీవితం యొక్క ప్రవర్తన వస్తుంది. మార్పు అనుభవించకుండ ఒకడు దేవుని ఆరాధించలేడు. ఆరాధన విధేయతలో పాతుకుపోయి ఉంది. ఆరాధన మన జీవిత విధానమై ఉంటుంది. ఆరాధన లేకుండ మనం క్షీణించి, స్తంభించి పోతాం. క్రీస్తు యొక్క ఆధిపత్యానికి ఒకని సంపూర్ణ జీవితం మరియు వ్యక్తిత్వంతో – ప్రత్యుత్తరమివ్వడమే ఆరాధన. మన ఆదివారం మిగిలిన మన వారపు దినాలను తీర్మానించునదై ఉంది. ఆరాధన ప్రేక్షకుని వినోదం కాదు.

ప్రకటన యొక్క సర్వేనుండి, పరలోకం యొక్క ప్రధానమైన కార్యకలాపం ఆరాధనయై ఉన్నట్టు మనం తీర్మానిస్తున్నాం. మన ఆరాధనలో రాబోవు పరలోకం యొక్క రుచి చూస్తాం. ఒకవేళ మనం యింకా కఠినంగా సాధన చేయవలసి ఉంటుందేమో.

## వచ్చి, నాతో నడువుము.

"మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము" (2 కొరింథీ. 3:18).

---

సూచన

[1]ఈ భాగంలో తనకు సహాయపడినందుకు డేవిడ్ రిచ్‌టన్‌కు రచయిత గాఢమైన కృతజ్ఞత కలిగియుంటాడు.